విశాఖపట్టణం
బుధవారం 5 ఆగస్టు 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక:193 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## ఇ-20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

రాజ్యసభలో కేంద్రమంత్రి స్పష్టీకరణ




2



## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం

వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి

ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్

ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా

కేంద్ర సహకారంతో ఎపిని ముందు నిలబెడుతున్నాం

ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం

వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం

గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టదు

మీడియాతో సిఎం చంద్రబాబు

3

## వస్తోంది.. వందేభారత్ స్లీపర్

విశాఖ - బెంగళూరు మధ్య రాకపోకలు

ప్రతిపాదించిన సౌత్ కోస్టల్ రైల్వే

2

### నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో

# జల్ జీవన్ పనుల వేగం

తీర ప్రాంత తాగునీటికి జల్ జీవన్ భద్రత

లక్ష్యం దిశగా అమరజీవి జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు

రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతి

400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి

నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలిస్తా

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ సమీక్ష





**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో 33 లక్షల మందికి దాహార్తి తీర్చే బలమైన సంకల్పాన్ని ఈ ప్రాజెక్టుల ద్వారా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోపు ముఖ్యమైన నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ జల్ జీవన్ పనుల వేగం మరింత పెంచాలని స్పష్టం చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. ఇన్ టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లతోపాటు పైప్‌లైన్ల నిర్మాణం వంటి కీలక పనుల పురోగతికి సంబంధించిన వివరాలపై ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.3,050 కోట్లతో చేపట్టిన పనులు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సాగుతుండడంపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనుల పురోగతి వివరాలు ఈ ..మిగతా 3లో

## సెప్టెంబర్ 15 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### ఆగస్టు 25 నుంచి వేణుగోపాల స్వామి దివ్య తెప్పోత్సవాలు



**(తిరుమల - జయజయహే)**

సెప్టెంబర్ 15 నుండి 23వ తేది వరకు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఈ 9 రోజుల పాటు ఆర్జిత సేవలైన అష్టదళ పాదపద్మారాధన సేవ, తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు టీటీడీ రద్దు చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలను కూడా రద్దు చేశారు. ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేసింది.

**ఆగస్టు 17 నుంచి 19 వరకు టీటీడీలో వస్త్రాల ఈ-వేలం**

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను ఆగస్టు 17 నుంచి 19 వరకు ఈ-వేలం ద్వారా వేలం వేయనున్నారు. ఈ వేలంలో 177 లాట్లలో కొత్తవి, ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు అందుబాటులో ఉంటాయి. టర్కీ టవళ్లు, ఆర్డినరీ టవళ్లు, లుంగీలు, శాలువాలు, బెడ్‌షీట్లు, దిండుకవర్లు, న్యాప్‌కిన్లు, హ్యాండ్‌కర్చీఫ్‌లు, పిల్లో కవర్లు, బ్లౌజ్‌పీస్‌లు, దుపట్టాలు, పరదాలు, హుండీ గలీబులు, ..మిగతా 2లో



## త్రిషపై పరోక్ష విమర్శలు

ఉదయనిధి అరెస్ట్..కోర్టు ఆదేశాలతో విడుదల

తమిళనాట రాజకీయ రచ్చ

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

తమిళనాడులో సీఎం విజరు, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు. కావేరి జలాల అంశంపై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో పోలీసులు కేసు నవటరీదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని ..మిగతా 2లో


### ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్

# కన్నుమూత

క్యాన్సర్ సోకి 74 ఏళ్లకే మృత్యువాత

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్ కన్నుమూశారు. కొన్ని రోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 74 ఏళ్ల రావత్, ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. జనవరి 21, 1952న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించిన ప్రదీప్ రావత్ తెలుగులో ఎన్నో సినిమాల్లో నటించారు. ముఖ్యంగా 'సై' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రావత్.. బిక్షూ యాదవ్ పాత్రతో మరింత ఫేమస్ అయ్యారు. ఈ సినిమాకు ఉత్తమ ప్రతినాయకుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. అలాగే ప్రభాస్ నటించిన ఛత్రపతి సినిమాలో రాజ్ బిహారిగా అదిరిపోయే విలనిజంతో మెప్పించారు. ఇక తెలుగులో ..మిగతా 2లో



## వర్షాలు పడొద్దని హరీష్‌రావు క్షుద్ర పూజలు

అక్కడకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారు?:

మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు

మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనలపై ప్రశ్నలు

జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్

తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య



**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి ..మిగతా 2లో


క్షుద్రపూజల వ్యాఖ్యలపై

## హరీశ్ తీవ్ర ఆగ్రహం

హరీశ్ లీగల్ నోటీసులు



2



## తెలుగుభాషకు మండలి కృషి ప్రశంసనీయం

మమ్మీ, డాడీ భాషలను వదిలేస్తేనే మంచిది

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

2

# వర్షాలు పడొద్దని హరీష్‌రావు క్షుద్ర పూజలు

మొదటి పేజీ తరువాయి...

తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## క్షుద్రపూజల వ్యాఖ్యలపై హరీశ్ తీవ్ర ఆగ్రహం




టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లీగల్ నోటీసులు పంపారు. తెలంగాణలో వర్షాలు పడకుండా హరీశ్ రావు ఆలయాలకు వెళ్లి క్షుద్రపూజలు చేశారంటూ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై ఈ లీగల్ నోటీసులు పంపారు. ఆయన చేసిన వ్యాఖ్యలు పరువునష్టం కలిగించేలా ఉన్నాయని నోటీసుల్లో పేర్కొన్నారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హరీశ్ రావు తరఫున ఆయన న్యాయవాది టీపీసీసీ చీఫ్‌కు నోటీసులు పంపారు. రాజకీయ ప్రయోజనాల కోసం తన ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశంతో తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారన్నారు. ఈ తరహా వ్యాఖ్యలపై ఇప్పటికే కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్ రెడ్డికి లీగల్ నోటీసులు పంపినట్లు నోటీసుల్లో ప్రస్తావించారు. ఆలయాల దర్శనాన్ని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం ప్రజాస్వామ్య రాజకీయ చర్చల స్థాయిని దిగజార్చే చర్య అని విమర్శించారు. పరువునష్టం కలిగించేలా ఉన్న ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలను సరిదిద్దుతూ స్పష్టమైన ప్రకటన విడుదల చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



# త్రిషపై పరోక్ష విమర్శలు

మొదటి పేజీ తరువాయి...

విడుదల చేయాలని, తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గ్గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనిపై కేసు నవటరీదు చేసుకున్న పోలీసులు.. ఉదయనిధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కావేరీ నదీ జలాల అంశంపై సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనలో ఉదయనిధి మాట్లాడుతూ.. విజరు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. డెల్టా రైతుల ప్రయోజనాలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆయన ప్రసంగిస్తోన్న సమయంలో పలువురు కార్యకర్తలు త్రిష, త్రిష అంటూ నినాదాలు చేశారు. ఆ నినాదాల మధ్యనే తన ప్రసంగాన్ని కొనసాగించిన ఉదయనిధి పరోక్షంగా నటి ప్రస్తావన తెచ్చారు. ఆమె గురించి ద్వంద్వార్థం ధ్వనించేలా అనుచితంగా మాట్లాడారు. అయితే తాను చెప్పింది కావేరీ గురించేనని ఆయన వివరణ ఇచ్చారు. దీంతో ఉదయనిధి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'ఇవి అసహ్యమైన వ్యాఖ్యలు. ఎవరిపైనా ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం ఆవటరీదయోగ్యం కాదు. డీఎంకే దిగజారుతున్న రాజకీయ ప్రమాణాలకు ఈ మాటలు నిదర్శనం' అని టీవీకే నేతలు మండిపడ్డారు. భాజపా నేతలు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించారు. ఇది సిగ్గుచేటు ప్రవర్తన అని తపపట్టారు. ఉదయనిధి తీరుపై టీవీకే పార్టీ.. జాతీయ మహిళా కమిషన్‌ను ఫిర్యాదు చేసింది. ఆయన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకొని, చర్యలు చేపట్టాలని కోరింది. అలాగే ఉదయనిధి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.



# సెప్టెంబర్ 15 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మొదటి పేజీ తరువాయి...

ఈర్వాడాలు తదితర వస్త్రాలను ఈ-వేలంలో విక్రయిస్తారు. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం(వేలములు) 0877-2264429ను సంప్రదించవచ్చు. అలాగే www.konugolu.ap.gov.in, www.tirumala.org వెబ్‌సైట్లలో వివరాలు తెలుసుకోవచ్చు.

తిరుపతి, 2026 ఆగస్టు 04: టీటీడీ ఆధ్వర్యంలోని కార్వేటినగరం శ్రీ రుక్మిణీ--సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఆగస్టు 25 నుంచి 27వ తేదీ వరకు భక్తి పారవశ్యాన్ని పంచే శ్రీ స్వామివారి తెప్పోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.

### వేణుగోపాలస్వామివారి దివ్య తెప్పోత్సవాలు

తెప్పోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25న శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, ఆగస్టు 26, 27 తేదీల్లో శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారు రాత్రి 7.30 నుంచి 8.30 గంటల వరకు పుష్కరిణిలో అలంకరించిన తెప్పపై విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. మూడు రోజుల పాటు ఉదయం 9 నుంచి 10 గంటల వరకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రసంగాలు, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తనున్నారు. ఈ దివ్యోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వేణుగోపాలస్వామివారి కృపకు పాత్రులు కావాలని టీటీడీ ఆహ్వానిస్తోంది.



# వస్తోంది.. వందేభారత్ స్లీపర్

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

ప్రజలకు భారీ గుడ్ న్యూస్. ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ త్వరలో అందుబాటులోకి రానుంది. దేశంలో ఈ ఏడాది జనవరిలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు హౌరా-గువహతి మధ్య పట్టాలెక్కింది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ ట్రైన్ ప్రారంభించారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ రైళ్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు అందుకు మార్గం సుగమమైంది. విశాఖపట్నం-బెంగళూరు మధ్య వందే భారత్ స్లీపర్ రైలు నడిపేందుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ రైలు టైమింగ్స్‌తో పాటు ఏయే స్టేషన్లలో ఆగుతుందనే వివరాలు కూడా బయటకు వచ్చాయి. ఈ ట్రైన్ టైమింగ్స్, రూట్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### టైమింగ్స్ ఇవే..

విశాఖపట్నం-బెంగళూరు మధ్య వందే భారత్ స్లీపర్ రైలుపై మరో అప్డేట్ వచ్చింది. ఈ రైలు టైమింగ్స్, స్టాపుల వివరాలు బయటకొచ్చాయి. వారంలో ఆరు రోజుల పాటు ఈ ట్రైన్ సర్వీసులు అందించనుంది. సోమవారం తప్ప మిగతా రోజుల్లో అందుబాటులో ఉంటుంది. విశాఖపట్నంలో రాత్రి 8.15 గంటలకు ఈ రైలు బయల్దేరి.. తర్వాతి రోజు ఉదయం 10 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుంది. ఇక తిరుగు ప్రయాణంలో బెంగళూరులో రాత్రి 8 గంటలకు బయల్దేరి విశాఖపట్నానికి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలులో 14 గంటల్లోనే విశాఖ-బెంగళూరు మధ్య ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం ఉన్న రైళ్లల్లో ప్రయాణించాలంటే 18 నుంచి 20 గంటల సమయం పడుతుంది. వందే భారత్ స్లీపర్‌లో 14 గంటల్లోనే ఇరు నగరాల మధ్య ప్రయాణించవచ్చు. ఈ రైలు దువ్వాడ, కృష్ణాకెనాల్, నంద్యాల, ధర్మవరం మీదుగా వెళుతుంది.

### త్వరలోనే ప్రారంభం

ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నుంచి బెంగళూరుకు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అయితే ఇప్పుడు వందే భారత్ స్లీపర్ ట్రైన్ అందుబాటులోకి రానుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం-బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైలుపై రైల్వే అధికారులు స్పందించారు. ఈ మార్గంలో స్లీపర్ రైలు ప్రవేశపెట్టడంపై అంతర్గత ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే త్వరలోనే ఈ రైలుకు రైల్వే బోర్డు నుంచి ఆమోదం రావాల్సి ఉంది. రైల్వే బోర్డు ఆమోదించాక ట్రైన్ సర్వీసులు ప్రారంభమవుతాయి. వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. విమానం తరహాలో లగ్జరీగా ఉంటుంది. ప్రస్తుతం ఉన్న వందే భారత్ రైళ్లల్లో స్లీపర్ కోచ్‌లు లేవు. దీంతో కేవలం కూర్చోని మాత్రమే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. దూర ప్రాంతాలకు వెళ్లేవారు గంటల కొద్ది కూర్చోని వెళ్లాలంటే అసౌకర్యానికి గురవుతున్నారు.

# ఇ20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

## రాజ్యసభలో కేంద్రమంత్రి స్పష్టీకరణ

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే ఇ20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇ20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది. దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని, ఈ పాలసీ ద్వారా ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది. చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు అదనపు మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా రైతులకు మెరుగైన మద్దతు ధర, అదనపు ఆదాయం అందుతుందని వెల్లడించింది. ఇంధనంలో ఇథనాల్ కలపడం వల్ల కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొంది.



# తెలుగుభాషకు మండలి కృషి ప్రశంసనీయం

## మమ్మీ డాడీ భాషలను వదిలేస్తేనే మంచిది

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

దేశానికి, తెలుగు భాషకు మండలి వెంకటకృష్ణారావు చేసిన సేవలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు కాంస్య విగ్రహాన్ని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండలి వెంకట కృష్ణారావు స్మృతికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఏది ప్రారంభించాలన్నా రిబ్బన్ కత్తిరించడం సరికాదన్నారు. అది బ్రిటీష్ వారు నేర్పిన విధానమని చెప్పారు. మన దేశాన్ని, మనల్ని వారు విభజించి వెళ్లారని అన్నారు. ఏదైనా ముడి వేస్తే దానిని విప్పి ప్రారంభోత్సవ సూచికగా చూడాలన్నారు. మండలి వెంకట కృష్ణారావు వంటి మహనీయుల సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేయాలన్నారు. దివిసీమ ఉప్పెన సమయంలో ఆయన చేసిన సేవలు అద్భుతమని కొనియాడారు. గాంధేయవాదిగా ఆయన పనితీరును చూసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఏ శాఖ మంత్రిగా ఉన్నా ప్రతి పనిలో తనదైన ముద్ర వేశారని చెప్పారు. తెలుగు భాష పరిరక్షణకు మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్నారని అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. వెంకట కృష్ణారావు జీవిత విశేషాలతో మల్లిఖార్జునరావు రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించామని వెంకయ్య నాయుడు చెప్పారు. మహనీయుల జీవితాల్లో జరిగిన ముఖ్య ఘట్టాలను ఇటువంటి పుస్తకాల ద్వారానే నేటి తరం తెలుసుకోవాలని అన్నారు. వెంకట కృష్ణారావు నిగర్వి, నిరాడంబరుడిగా ఉంటూనే సేవలందించారని కొనియాడారు. తెలుగు భాష పరిరక్షణ కోసం ఆయన ఎంతో పరితపిస్తూ కృషి చేసేవారని తెలిపారు. వెంకట కృష్ణారావు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని గురువులను గౌరవించేవారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఆచార్య రంగాని అవనిగడ్డకు ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. ఈ రాష్ట్రంలో రాజకీయ కార్యకర్తలకు పాఠశాలలు ఏర్పాటు చేసి ఆచార్య రంగా శిక్షణ ఇచ్చేవారని తెలిపారు. పాత రోజుల్లో కమ్యూనిస్టులు, జనసంఘ్ కూడా ఇలాగే శిక్షణ ఇచ్చేవారని అన్నారు. నేటి రోజుల్లో రాజకీయ నేతలకు తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మమ్మీ, డాడీ' సంస్కృతి వదిలేసి 'అమ్మ, నాన్న' అని పిలిపించుకోవాలని మాజీ ఉప రాష్ట్రపతి సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని, అది కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అవసరమైన వారికి ఇంగ్లిష్‌లో అదనంగా కాపీలు ఇవ్వాలని సూచించారు. గతంలో ఇంగ్లిష్, ఉర్దూ వస్తేనే ఉద్యోగాలనే నిబంధన ఉండేదని.. ఇప్పుడు ఏపీ, తెలంగాణలో తెలుగు వస్తేనే ఉద్యోగాలనే నిబంధన అమలు చేయాలన్నారు. ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేస్తేనే మన భాషను పరిరక్షించుకోవడానికి వీలు ఉంటుందని పేర్కొన్నారు. సినిమాల్లోనూ అసందర్భంగానో, ప్రాసల కోసమో ఇంగ్లిష్ పదాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. ప్రసార మాధ్యమాలూ తెలుగు భాష పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. ప్రజలు, ప్రభుత్వం, పత్రికలు కలిసి పనిచేస్తేనే తెలుగు భాషకు పూర్వవైభవం వస్తుందని అన్నారు. నేడు అసెంబ్లీలో జరుగుతున్న రచ్చ, బూతులు చూస్తే ఆవేదన కలుగుతుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. శాసనసభలో కొంతమంది మాట్లాడుతున్న తీరును మనం గమనిస్తున్నామని చెప్పారు. అందుకే ప్రజాప్రతినిధులకు కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మన మాతృభాషపై ప్రతి ఒక్కరూ మమకారం కలిగి ఉండాలని, పరభాషపై గౌరవం ఉండాలని అన్నారు. గుడిలో, బడిలో, అమ్మ ఒడిలో నుంచి వచ్చిన భాష తెలుగు అని పేర్కొన్నారు. విదేశాల్లోనూ చాలా మంది తెలుగు భాష పరిరక్షణ కోసం పాటుపడుతున్నారని తెలిపారు. మన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించాలంటే భాషను రక్షించుకోవడం చాలా ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మన భాషను అలవాటు చేసుకోవాలని, మన పిల్లలకూ నేర్పించాలని సూచించారు. మాతృభాష మన కళ్లు అయితే, ఇంగ్లిష్ భాష కళ్లద్దాలు లాంటిదని అన్నారు.

## ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్

# కన్నుమూత

మొదటి పేజీ తరువాయి...




భద్ర, దేశముదురు, స్టాలిన్, నేను శైలజ, ఓయ్ సినిమాలతో స్టార్ ఇమేజ్ సంపాదించుకున్నారు. తెలుగులో చివరగా 'గాయపడ్డ సింహం'లో నటించారు. తన సుదీర్ఘ సినీ కెరీర్‌లో కేవలం హిందీకే పరిమితం కాకుండా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, భోజ్‌పురి, నేపాలీ ఇలా పలు భాషల్లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి బహుభాషా నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. తెలుగులో ఎన్నో చిత్రాల్లో మెప్పించిన ప్రదీప్ రావత్.. 2004లో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన 'సై' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తొలి సినిమాలోనే 'భిక్షూ యాదవ్' పాత్రలో ఆయన పూర్తిగా ఒదిగిపోయిన తీరు తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ అద్భుతమైన నటనకు గాను ఆయనకు ఉత్తమ ప్రతినాయకుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు దక్కింది. ఆ తర్వాత వచ్చిన 'గజిని' సినిమాలో ప్రదీప్ రావత్ చేసిన మెయిన్ విలన్ క్యారెక్టర్ అప్పట్లో ఓ సంచలనం సృష్టించింది. ఆ సినిమాతో ఆయన ఇమేజ్ అమాంతం పెరిగిపోయి మోస్ట్ వాంటెడ్ విలన్‌గా మారిపోయారు.

# అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్


**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. లీడర్ షిప్ అనేది ప్రతి పార్టీలో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పెస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని



మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయి-ంపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్ధిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయంపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. డెఫిసిట్ ÷నాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024లోనే వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న నేరాలను తాము అడ్డుకుంటున్నామని.. వారి అరాచకాలను సాగనీవబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# కూటమిలో కష్టపడి చదివిన డీఎస్సీ అభ్యర్థులకు అన్యాయం






**లోకేష్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు**

**ప్రభుత్వ భూములను కూటమి సొమ్ము చేసుకుంటుంది**

**రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మించిన ఘనత జగన్‌దే**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు**

**విశాఖపట్నం, ఆగష్టు 4, జయ జయహే**

డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని.. కారకుడైన విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని.. నిరుద్యోగ భృతి రూ. 3 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు డిమాండ్ చేశారు. మంగళవారం కైలాసపురం కన్వెన్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో విద్య ద్వారా మాత్రమే మనిషికి గుర్తింపు వస్తుందని గ్రహించి ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలని సంకల్పించిన నాయకులు నాడు వై.యస్ రాజశేఖరరెడ్డి, నేడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. రాత్రనక పగలనక కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించాలని సంకల్పంతో మూడు లక్షలుకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ పరీక్షలు రాస్తే ఫలితాలు వచ్చిన తర్వాత కొత్తగా స్పోర్ట్స్ కోటా తీసుకువచ్చి కూటమి ప్రభుత్వము డీఎస్సీ ఉద్యోగాలను అమ్ముకుందని అన్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ము కుంటున్నారని అన్నారు. దగాపడ్డ ప్రతి డీఎస్సీ అభ్యర్థులు తరుపున, ఫీజు ప్రియంబర్స్మెంటు రాలేని విద్యార్థులు తరపున మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని..మరి ముఖ్యంగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు బాధ్యతవహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసే వరకు మా పోరాటము ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నియోజకవర్గ పరిశీలకులు సతీష్ వర్మ, బాణాల శ్రీనివాసరావు, ప్రచార విభాగం జోన్-1 ప్రెసిడెంట్ జీవీ రవిరాజు, మాజీ కార్పొరేటర్లు అల్లు శంకరరావు, కె. అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, సేనాపతి అప్పారావు, పామోటి బాబ్జి, దల్లి రామక్రిష్ణరెడ్డి, వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవింద్, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, బల్ల శ్రీనివాసరావు, గుడ్ల అశోక్ రెడ్డి, బొడ్డేటి కిరణ్, జక్కపూడి సత్యనారాయణ, కె.సుకుమార్, డోప్ప శ్రీను, ఐ.రవికుమార్, వేణు, మెట్ట దమయంతి, కడితి చిరంజీవి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర,జోనల్,జిల్లా,నియోజకవర్గ నాయకులు అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలకోడూరు చెరువును మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు పట్టణంలోని మాలకోడూరు చెరువు అభివృద్ధి పనులను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు చుట్టూ కాలినడకన తిరిగి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అభివృద్ధి పనుల ప్లాన్, మ్యాప్‌లను పరిశీలించిన మంత్రి.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పట్టణ ప్రజలు కుటుంబసమేతంగా ఆహ్లాదంగా గడిపేలా మాలకోడూరు చెరువును మోడల్ చెరువుగా సుందరీకరించాలని సూచించారు.ప్రజలకు ఆహ్లాదంతో పాటు వ్యాయామం, మానసిక ఉల్లాసానికి అనువుగా చెరువు పరిసరాలను అభివృద్ధి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# హజ్-2027 యాత్ర కోసం 2830 దరఖాస్తులు


**ఏపీ నుంచి ఎంపికైన 2792 మంది హాజీలు**

**కూటమి ప్రభుత్వంలో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య**

**రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి ఆగస్టు 04 (జయ జయహే )**

పవిత్ర హజ్-2027 యాత్ర కోసం రాష్ట్రం నుండి 2830 మంది యాత్రికులు గడువు ముగిసే నాటికి ఆన్ లైన్ లో కేంద్ర హజ్ కమిటీకి దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2792 మంది అర్హత పొందారని అమరావతి లో మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్



పేర్కొన్నారు. సౌదీ అరేబియా ప్రభుత్వంతో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం మేరకు భారత దేశానికి కేటాయించిన మొత్తం హజ్ కోటా 1,75,025 కాగా, ఇందులో హజ్ కమిటీ ఆఫ్ ఇండియాకు 1,22,518, ప్రైవేటు టూర్ ఆపరేటర్లకు 52,507 సీట్లు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా హజ్ కమిటీ ఆఫ్ ఇండియా లాటరీ విధానంలో ఎంపిక చేసిన వారిలో ఏపీ నుండి సరిగా దరఖాస్తు చేసుకున్న 2792 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. ఎంపికైన వారందరూ మొదటి విడతగా రూ.1,52,300 మొత్తాన్ని ఈనెల 10 వ తేది లోపు చెల్లించాల్సి ఉందన్నారు. చెల్లించిన మొత్తానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రం, ఆన్ లైన్ దరఖాస్తు కాపీ, స్క్రీనింగ్ సర్టిఫికెట్, ఇటీవల తీయించుకున్న పాస్ పోర్ట్ సైజు ఫోటో, నివాస ధ్రువీకరణ పత్రం నకలు,పాస్ పోర్ట్ మొదటి, చివరి పేజీల నకలు, బ్యాంకు పాస్ బుక్కు లేదా క్యాన్సిల్ చేసిన చెక్కు నకలు కాపీలకు సంబంధించిన సెట్ ను విజయవాడ లబ్బీపేట లోని రాష్ట్ర హజ్ కమిటీకి సమర్పించాలని మంత్రి ఫరూక్ సూచించారు. దరఖాస్తుదారులకు ఏదైనా సమాచారం అవసరమైనా, సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నంబరు 1800-425-7873 కు లేక ఈమెయిల్ అడ్రస్: aphajcommittee@gmail.com లేక రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని మంత్రి పేర్కొన్నారు.



# నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల వేగం

మొదటి పేజీ తరువాయి...

సమీక్షలో పనుల వివరాలను అధికారులు తెలియజేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రూ.1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాన్ని 10 నియోజకవర్గాల పరిధిలో సుమారు 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెండు ఇంటేక్ వెల్స్, యాక్సెస్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్టు అధికారులు తెలిపారు. 111 ఓఎఆ, 75 ఓఎఆ సామర్థ్యాలతో ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటి నిర్మాణ దశలో ఉన్నట్టు వివరించారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం రూ.151 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించగా, 182 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం పూర్తయింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో రూ.1,400 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ద్వారా సుమారు 13.50 లక్షల మందికి తాగునీటి కష్టాలు తీరనున్నాయి. దీనికి సంబంధించి ఇంటేక్ వెల్, యాక్సెస్ బ్రిడ్జి, 155 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. రెండు పథకాల కింద సుమారు 400 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయినట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో గత ఏడాది డిసెంబర్‌లో పశ్చిమ గోదావరి జిల్లా పెరవలిలో రూ.3,050 కోట్ల అంచనా వ్యయంతో అమరజీవి జలధారకు శ్రీకారం చుట్టాం. రెండు మెగా వాటర్ గ్రిడ్ పథకాల నిర్మాణంలో కీలకమైన ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పైప్‌లైన్ నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులన్నీ నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పని చేయాలి.ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో నిరంతర పర్యవేక్షణ కేటాయింపుల ప్రక్రియ పూర్తయ్యి నత్తనడకన నడుస్తున్న పనులపై దృష్టి సారించాలి. ముఖ్యంగా పైపు లైన్ల నిర్మాణానికి సంబంధించి ఇతర శాఖల అనుమతులు పెండింగ్ లో ఉంటే ఆ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి. ఆర్ అండ్ బి, జాతీయ రహదారి అథారిటీ, పంచాయతీరాజ్ శాఖలు, అవసరం ఉన్న చోట అటవీశాఖలతో సమన్వయం చేసుకుంటూ, పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ల ద్వారా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రాష్ట్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వాలి. ముఖ్యంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న తీర ప్రాంత గ్రామాల్లో పనుల వేగం పెంచాలి. అదే సమయంలో నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడవద్దు.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతా. నిర్మాణ పనులకు సంబంధించి నాణ్యతాపరమైన తనిఖీలు స్వయంగా నిర్వహిస్తాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామ"న్నారు.



# నిడదవోలులో రూ.52కే సన్నబియ్యం..

## మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

పేద ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులో రైతుబజార్లు, రైస్ మిల్లుల అవుట్‌లెట్లతో పాటు తక్కువ ధరకు సన్నబియ్యం అందించే కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు.బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.60--65 వరకు ఉన్న సోనామసూరి బియ్యాన్ని ప్రభుత్వం కిలో రూ.52కే అందిస్తోందని మంత్రి తెలిపారు. లబ్ధిదారులకు నెలకు 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తామని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే 45 కేంద్రాల ద్వారా బియ్యం సరఫరా జరుగుతోందన్నారు.రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న రూ.1,600 కోట్లకు పైగా ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని మంత్రి తెలిపారు. పొగాకు రైతులకు ధరల వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు ప్రైస్ డిఫరెన్స్ కాంపన్సేషన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కోకో, ఇతర పంటల రైతులకు వడ్డీలేని రుణాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యవసాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు.విపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలపై మంత్రి విమర్శలు చేస్తూ, "విపక్షానికి రాజకీయాలు ముఖ్యం.. కూటమి ప్రభుత్వానికి రైతన్న సంక్షేమమే ముఖ్యం" అన్నారు. పని కూటమి ప్రభుత్వం చేస్తే క్రెడిట్ కోసం విపక్షం ప్రయత్నిస్తోందంటూ విమర్శించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు



## డిజిటల్ ప్రపంచానికి
# హద్దులు అవసరం

(ప్రతాప్)


**స్మార్ట్‌ఫోన్‌లు, సామాజిక మాధ్యమాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ వేదికలు నేటి ప్రపంచాన్ని అపూర్వమైన సమాచార యుగంలోకి తీసుకెళ్లాయి. అయితే సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, దానివల్ల ఉత్పన్నమవుతున్న సామాజిక, మానసిక, నైతిక సవాళ్లు కూడా అంతే వేగంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్నారులపై సామాజిక మాధ్యమాల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మానసిక ఆరోగ్య నిపుణులు, తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో 16 సంవత్సరాల లోపు పిల్లలకు సామాజిక మాధ్యమాల వినియోగంపై పరిమితులు విధించే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సాధారణ పరిపాలనా చర్య కాదు; భావితరాల మానసిక ఆరోగ్యాన్ని, డిజిటల్ భద్రతను, రాజ్యాంగబద్ధమైన బాలల సంక్షేమాన్ని కాపాడే దిశగా ప్రారంభమైన కీలక విధాన చర్చగా చూడాలి.**

ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ నియంత్రణలపై కొత్త దృక్పథం రూపుదిద్దుకుంటోంది. 16 ఏళ్లలోపు పిల్లలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఎక్స్ వంటి వేదికలను నిషేధిస్తూ ఆస్ట్రేలియా అమలు చేసిన చట్టం అంతర్జాతీయ చర్చకు కేంద్రబిందువైంది. వయస్సు నిర్ధారణ వ్యవస్థలను అమలు చేయడం సామాజిక మాధ్యమ సంస్థల బాధ్యతగా నిర్దేశించడం ద్వారా బాధ్యతను తల్లిదండ్రులపై కాకుండా డిజిటల్ వేదికలపైనే మోపడం ఆ చట్టంలోని విశేషం. యూరోపియన్ దేశాలు కూడా తల్లిదండ్రుల సమ్మతి, కఠిన వయస్సు ధృవీకరణ విధానాలు, అల్గోరిథమ్ పారదర్శకత వంటి అంశాలపై చట్టాలను రూపొందిస్తున్నాయి. భారత్ కూడా ఈ పరిణామాలను నిశితంగా అధ్యయనం చేస్తుండటం సానుకూల సంకేతమే.

భారత్‌లో 80 కోట్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారు. వారిలో గణనీయమైన శాతం పిల్లలు, యుక్తవయస్కులే. వివిధ అధ్యయనాలు ప్రతిరోజూ అనేక మంది కిశోరులు మూడు నుంచి ఆరు గంటల వరకు సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్నారని వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, అమెరికన్ సైకాలజికల్ అసోసియేషన్ వంటి సంస్థలు అధిక సామాజిక మాధ్యమ వినియోగం వల్ల ఆందోళన, నిరాశ, నిద్రలేమి, ఏకాగ్రత లోపం, ఆత్మన్యూనత, డిజిటల్ వ్యసనం, సైబర్ బుల్లీయింగ్, అశ్లీల మరియు హింసాత్మక కంటెంట్ ప్రభావం వంటి సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని హెచ్చరిస్తున్నాయి. పిల్లల మనస్తత్వాన్ని ఆకర్షించే విధంగా రూపొందించిన అల్గోరిథమ్‌లు వారి దృష్టిని నిరంతరం తెరపైనే నిలిపివేస్తూ, డిజిటల్ వేదికలను మానసిక ఆధారపడుదలకు దారితీసే వ్యవస్థలుగా మార్చాయన్న విమర్శలు అంతర్జాతీయ స్థాయిలో వినిపిస్తున్నాయి.

అయితే నిషేధమే ఏకైక పరిష్కారమని భావించడం కూడా సరైంది కాదు. సమాచార హక్కు, అభ్యాస అవకాశాలు, సృజనాత్మకత, డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలు కూడా సమాన ప్రాధాన్యం కలిగినవే. అందువల్ల ప్రభుత్వం చేపట్టబోయే విధానం హక్కులు--బాధ్యతలు--భద్రత అనే మూడు స్తంభాలపై నిలవాలి. కఠినమైన వయస్సు ధృవీకరణ వ్యవస్థ, తల్లిదండ్రుల సమ్మతి, వినియోగ సమయ పరిమితులు, బాలల కోసం ప్రత్యేక భద్రతా ప్రమాణాలు, అల్గోరిథమ్‌లపై నియంత్రణ, వ్యక్తిగత సమాచార రక్షణ, డిజిటల్ పౌరసత్వ విద్య---ఇవి సమగ్ర విధానంలో అంతర్భాగాలుగా ఉండాలి. ముఖ్యంగా డిజిటల్ వేదికల బాధ్యతను చట్టబద్ధంగా నిర్ధారించకుండా కేవలం వినియోగదారులపై నియంత్రణలు విధించడం ఆశించిన ఫలితాలను ఇవ్వదు.

డిజిటల్ యుగంలో పిల్లలను సాంకేతికతకు దూరం చేయడం అసాధ్యం; కానీ సాంకేతికతకు బానిసలుగా మారకుండా కాపాడటం ప్రభుత్వాల, విద్యాసంస్థల, కుటుంబాల, సాంకేతిక సంస్థల ఉమ్మడి బాధ్యత. భావితరాల మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మక శక్తి, సామాజిక బాధ్యతలను కాపాడే సమతుల్య డిజిటల్ విధానాన్ని రూపొందించాల్సిన సమయం ఆసన్నమైంది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంప్రదింపులు చట్టసవరణలకే పరిమితం కాకుండా, భారత్‌కు సమగ్ర బాలల డిజిటల్ రక్షణ విధానానికి పునాది వేయగలిగితేనే ఈ ప్రయత్నం నిజమైన చారిత్రక నిర్ణయంగా నిలుస్తుంది.



# అరుదైన ఖనిజాలు... భారత పారిశ్రామిక విప్లవానికి నాంది

రచన: ప్రతాప్

**ప్రపంచ ఆర్థిక, వ్యూహాత్మక సమీకరణాలను నేడు ప్రభావితం చేస్తున్న కీలక వనరుల్లో అరుదైన భూ ఖనిజాలు (రేర్ ఎర్త్ మినరల్స్) ముందంజలో నిలుస్తున్నాయి. ఒకప్పుడు చమురు కోసం జరిగిన ప్రపంచ పోటీ, ఇప్పుడు ఈ ఖనిజాల కోసం సాగుతోంది. విద్యుత్ వాహనాలు, పవన విద్యుత్ టర్బైన్లు, స్మార్ట్‌ఫోన్లు, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు, రక్షణ పరికరాలు, అంతరిక్ష సాంకేతికత వంటి అత్యాధునిక రంగాలన్నీ వీటిపైనే ఆధారపడి ఉన్నాయి. అందువల్ల అరుదైన ఖనిజాలు 21వ శతాబ్దపు వ్యూహాత్మక సంపదగా మారాయి. సరైన విధానాలతో ముందుకు సాగితే ఈ ప్రపంచ పోటీ భారత్‌కు నిజంగానే సువర్ణావకాశంగా మారే అవకాశం ఉంది. అయితే నిల్వలు ఉండటం మాత్రమే సరిపోదు; తవ్వకం, శుద్ధీకరణ, తయారీ, పరిశోధన, విలువ ఆధారిత పరిశ్రమలను ఒకే గొలుసుగా అభివృద్ధి చేసినప్పుడే ఆ అవకాశం సాకారమవుతుంది.**




ప్రస్తుతం ప్రపంచ రేర్ ఎర్త్ శుద్ధీకరణ సామర్థ్యంలో దాదాపు 90 శాతం చైనా ఆధిపత్యం కొనసాగుతోంది. దీంతో అమెరికా, యూరోపియన్ యూనియన్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు ప్రత్యామ్నాయ సరఫరా గొలుసుల కోసం ప్రయత్నాలను వేగవంతం చేశాయి. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడం నేడు ప్రపంచ పారిశ్రామిక వ్యూహంలో ప్రధాన లక్ష్యంగా మారింది.

భారతదేశానికి ఈ నేపథ్యంలో బలమైన సహజ వనరుల ఆధారం ఉంది. అధికారిక అంచనాల ప్రకారం దేశంలో 13.15 మిలియన్ టన్నుల మొనాజైట్ నిల్వలు ఉన్నాయి. ఇవి రేర్ ఎర్త్ మూలకాల ప్రధాన వనరులుగా గుర్తించబడ్డాయి. ప్రపంచంలో అత్యధిక రేర్ ఎర్త్ వనరులు కలిగిన దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. ఇటీవల జమ్మూ-కాశ్మీర్‌లో లిథియం నిల్వలు గుర్తించడం, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ తీర ప్రాంతాల్లో విలువైన ఖనిజ వనరులు ఉండటం భారత సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి.

అయితే సహజ వనరులు ఉన్నప్పటికీ ఉత్పత్తి పరంగా భారత్ ఇంకా వెనుకబడి ఉంది. 2024లో భారత రేర్ ఎర్త్ ఉత్పత్తి కేవలం 2,900 టన్నులకే పరిమితమైంది, ఇది ప్రపంచ ఉత్పత్తిలో ఒక శాతం కంటే తక్కువ. అంతేకాదు, 2022--2025 మధ్య భారత్ తన రేర్ ఎర్త్ అవసరాల్లో విలువ పరంగా 60--80 శాతం, పరిమాణ పరంగా 85--90 శాతం వరకు చైనా నుంచే దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. ఇది సరఫరా భద్రత, వ్యూహాత్మక స్వావలంబన పరంగా ఆందోళన కలిగించే అంశం.



భారత్‌కు నిజమైన సువర్ణావకాశం ఖనిజాలను ఎగుమతి చేయడంలో లేదు; వాటిని శుద్ధి చేసి అధిక విలువ కలిగిన ఉత్పత్తులను తయారు చేయడంలో ఉంది. శాశ్వత అయస్కాంతాలు, బ్యాటరీ పదార్థాలు, సెమీకండక్టర్ భాగాలు, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో ప్రపంచ సరఫరా గొలుసులో కీలక భాగస్వామిగా ఎదిగే అవకాశం ఉంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి రేర్ ఎర్త్ శాశ్వత అయస్కాంతాల ఉత్పత్తి సామర్థ్యాన్ని 5,000 టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే ₹7,280 కోట్ల రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ (=జ్రూవీ) తయారీ పథకం, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో ప్రత్యేక రేర్ ఎర్త్ కారిడార్ల అభివృద్ధి వంటి చర్యలు సానుకూల సంకేతాలుగా ఉన్నాయి.

అయితే ఈ రంగంలో విజయం సాధించాలంటే విధాన స్థిరత్వం, భారీ పెట్టుబడులు, ఆధునిక శుద్ధీకరణ సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం అవసరం. గనుల తవ్వకాల్లో పర్యావరణ సమతుల్యత, నీటి వనరుల సంరక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ, సుస్థిర మైనింగ్ విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలి.

భారత్ ముందు ఉన్న సవాలు చైనా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిలవడమే కాదు; సంపూర్ణ పరిశ్రమ వ్యవస్థను నిర్మించడంలో ఉంది. అరుదైన ఖనిజాలు భారతదేశానికి సహజంగా లభించిన సంపద మాత్రమే; వాటిని ఆర్థిక శక్తిగా మార్చేది దూరదృష్టితో కూడిన విధానాలు, సాంకేతికత, పరిశోధన, విలువ ఆధారిత తయారీ. ఈ నాలుగు అంశాలను సమన్వయం చేయగలిగితే అరుదైన ఖనిజాల రంగం భారత పారిశ్రామిక విప్లవానికి, వ్యూహాత్మక స్వావలంబనకు, ప్రపంచ నాయకత్వానికి నిజమైన గేమ్‌చేంజర్‌గా నిలుస్తుంది.

# తనువుకు కాదు... తనానికి ఆభరణం

**తెలుగు భాషలో కొన్ని పదాలు పైకి చూస్తే ఒకేలా కనిపించినా, వాటి వెనుక దాగి ఉన్న భావప్రపంచం ఎంతో విశాలంగా ఉంటుంది. అలాంటి పదాల్లో "తనువు" మరియు "తనం" ముఖ్యమైనవి. ఈ రెండు పదాల మధ్య తేడా కేవలం వ్యాకరణపరమైనది కాదు; అది మనిషి బాహ్య జీవితానికి, అంతరంగ జీవితానికి మధ్య ఉన్న తేడా వంటిది. అందుకే సాహిత్యంలో, తాత్విక రచనల్లో, విలువల గురించి మాట్లాడే సందర్భాల్లో ఈ పదాల ఎంపిక అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.**




"తనువు" అంటే శరీరం, దేహం, భౌతిక అస్తిత్వం. మనం కంటికి కనిపించే రూపం, కాలంతో మారిపోయే కాయం, అలంకారాలతో ముస్తాబయ్యే బాహ్య స్వరూపం. అందం తనువును ఆకర్షణీయంగా మార్చవచ్చు. ఆభరణాలు తనువును మరింత సుందరంగా చూపించవచ్చు. సంపద తనువుకు సౌకర్యాలను సమకూర్చవచ్చు. కానీ ఇవన్నీ కాలానుగుణంగా మారిపోతాయి. యవ్వనం వృద్ధాప్యానికి తలవంచుతుంది. శరీరం కాలగమనానికి లోబడుతుంది. బాహ్య సౌందర్యం శాశ్వతం కాదు. అందువల్ల తనువు మనిషి సంపూర్ణతకు ప్రతీక కాదు

అది కేవలం అతని ఉనికికి ఒక బాహ్య రూపం మాత్రమే.

అయితే 'తనం' అనేది భిన్నమైనది. అది మనిషి స్వభావం వ్యక్తిత్వం, అంతరంగం మనస్సాక్షి, విలువల సమాహారం. 'తనం' అనేది మనిషి అసలు స్వరూపం. శరీరాన్ని కళ్లతో చూడవచ్చు కానీ తనాన్ని హృదయంతో మాత్రమే అనుభవించవచ్చు. తనువు మనిషిని గుర్తించడానికి ఉపయోగపడే రూపమైతే, 'తనం' మనిషిని గుర్తుంచే విలువ. తనువు జన్మతో లభిస్తే, తనం జీవన సాధనతో రూపుదిద్దుకుంటుంది. తనువు కాలంతో మార్పులకు లోనవుతే, 'తనం' కాలానికే మార్గదర్శకంగా నిలుస్తుంది.

ఇక్కడే వ్యక్తిత్వం యొక్క అసలు ప్రాధాన్యం స్పష్టమవుతుంది. వ్యక్తిత్వం అనేది తనువుకు ఆభరణం కాదు తనానికి ఆభరణం. ఎందుకంటే వ్యక్తిత్వం శరీరాన్ని అలంకరించదు, మనిషి అంతరంగాన్ని శోభాయమానంగా చేస్తుంది. బంగారం మెడను అలంకరించగలదు, కానీ వ్యక్తిత్వం మనిషి విలువను పెంచుతుంది. వజ్రం కాంతిని ప్రసరిస్తుంది, కానీ వ్యక్తిత్వం విశ్వాసాన్ని ప్రసరిస్తుంది. ఆభరణాలు తనువును అందంగా చూపిస్తాయి వ్యక్తిత్వం జీవితాన్ని అర్థవంతంగా మారుస్తుంది. అందువల్ల ఒక మనిషి విలువ అతను ధరించిన ఆభరణాల్లో కాకుండా, అతను ఆచరించిన వ్యక్తిత్వంలో ప్రతిబింబిస్తుంది.

నేటి సమాజం ఎక్కువగా బాహ్య విజయాలను ప్రాధాన్యంగా చూస్తోంది. సంపద, హోదా ప్రభావం, ప్రాచుర్యం వంటి అంశాలను విజయానికి ప్రమాణాలుగా పరిగణిస్తోంది. అయితే చరిత్ర మనకు భిన్నమైన సత్యాన్ని తెలియజేస్తుంది. మనిషి మరణానంతరం అతని ఆస్తులు వారసులకు చేరుతాయి, పదవులు మరొకరికి బదిలీ అవుతాయి సంపద కాలగర్భంలో కలిసిపోతుంది. కానీ అతని వ్యక్తిత్వం మాత్రం జ్ఞాపకంగా స్ఫూర్తిగా ఆదర్శంగా నిలిచిపోతుంది. అందుకే మహనీయులు తమ సంపద వల్ల కాదు తమ వ్యక్తిత్వం వల్లే చిరస్మరణీయులయ్యారు.

మనిషి జీవితంలో నిజంగా కాపాడుకోవలసింది తనువు మాత్రమే కాదు కానీ తనువుకంటే ఎక్కువగా తనాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరం. ఆరోగ్యం శరీరానికి అవసరమైనట్లే, వ్యక్తిత్వం ఆత్మకు అవసరం. తనువు జీవనానికి ఆధారం అయితే 'తనం' జీవనానికి అర్థం. తనువు మనిషిని ఈ ప్రపంచంలో నిలబెడితే, తనం అతన్ని చరిత్రలో నిలబెడుతుంది. అందువల్ల ప్రతి మనిషి జీవితంలో సంపాదించవలసిన అత్యంత విలువైన సంపద ధనం కాదు, తలవంచని వ్యక్తిత్వం.

అంతిమంగా చెప్పాలంటే, తనువుకు ఆభరణాలు అవసరం కావచ్చు కానీ 'తనాని'కి వ్యక్తిత్వమే నిజమైన ఆభరణం. తనువు అందాన్ని ఇస్తుంది 'తనం' గౌరవాన్ని ఇస్తుంది. తనువు కాలంతో క్షీణిస్తుంది. 'తనం' కాలంతో మరింత ప్రకాశిస్తుంది. అందువల్ల తలవంచని వ్యక్తిత్వం నిజంగా తనానికి ఆభరణమైన శాశ్వత సంపద. అది అమూల్యమైనది. కాలాతీతమైనది, మానవత్వం ఎప్పటికీ గౌరవించేది.

డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల

# అమరావతి రైతులను సత్కరించిన ప్రభుత్వం

**భోగాపురం రైతులను ఎందుకు దూరం పెట్టారు...!**

**- ఎయిర్‌పోర్టు చివరన భోగాపురం ఎందుకు లేదు**

**- మంత్రి కొండపల్లిని ప్రశ్నించిన లోక్ సత్తా ఏపీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**

**- ఇది ముమ్మాటికీ జిల్లాకి, రైతులకు అవమానమే**

**విజయ నగరం, ఆగష్టు 4, జయ జయహే :**




అల్లూరి సీతారామ రాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కోసం భూములిచ్చిన రైతులను ప్రారంభోత్సవంలో సన్మానించకపోవడం దారుణమని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విమానాశ్రయానికి విశాఖపట్నం, జీఎమ్మార్, ఏరో తో పాటుగా పక్కన భోగాపురం పేరు పెడితే ఏ చట్టం ఒప్పుకోకుండా ఉంటుందో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెపితే బాగుంటుందని పేర్కొన్నారు. జనవరి 4 న మొదటిసారిగా కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు టెస్ట్ ఫ్లైట్ లో వచ్చినప్పుడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనే పేరుతో హోర్డింగ్‌లు పెడితే లేని నష్టం, ఆగస్టు 1 న ప్రారంభోత్సవం రోజు భోగాపురం పేరు ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీఎమ్మార్ సంస్థ అప్పుడు ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ని తన ఫోన్ లో చూపించి అప్పటికీ ఇప్పటికీ జరుగుతున్న తేడాలను చూపించారు. అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులను సత్కరించిన రాష్ట్ర ప్రభుత్వం, విమానాశ్రయం కోసం 2,750 ఎకరాలను 304 కుటుంబాలు ఇస్తే కనీసం వారిని ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబులు రైతులను సత్కరించలేదని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత భోగాపురం, నెల్లిమర్ల నియోజకవర్గం నుండి ఏడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన పతివాడ నారాయణస్వామి నాయుడుని పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ఆయన్ను సత్కరించాలనే ఆలోచన ప్రభుత్వానికి, అధికారులకు లేకపోవడం బాధ కలిగించిందన్నారు. ఈ నియోజకవర్గం నీరు, భూములు అభివృద్ధి పేరుతో తీసుకున్న ప్రభుత్వం, భోగాపురం పేరుని ఎయిర్‌పోర్టు చివరన తగిలిస్తే వచ్చే ఇబ్బంది ఏమిటో ప్రజలకు తెలపాలని అనవసర రాద్ధాంతం చేయకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి సర్దుబాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగ భూషణం, బోర రమేష్, భీంపల్లి భాస్కర్, పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామ చంద్ర రాజు, ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు వైద్యసేవలు అందించిన డా.ఇంజరాపు మోహన్

**శ్రీకాకుళం( జయ జయహే )**



మెప్మా, శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న పట్టణ నిరాశ్రయుల భవనంలో మంగళవారం పేదల వైద్యులు, అరసవల్లికి చెందిన డాక్టర్ ఇంజరాపు మోహన్ రావు వైద్యసేవలందించారు. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న భవనంలో వృద్ధులకు, రోగులకు, అక్కడే నివాసముంటున్న వలస కుటుంబాలకు కూడా బీపీ, షుగర్ తో పాటు, అన్నిరకాల వైద్య పరీక్షలను చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక సేవకులు, షెల్టర్ సేవకులు ఉర్లం శివతేజ పట్నాయక్ సహకారంతో వైద్యశిబిరాన్ని ప్రతి నెల నిర్వహిస్తున్నామన్నారు. ఈ వైద్యశిబిరంలో నిస్సహాయుల కళ్ళల్లో ఆనందాన్ని చూశానని, ఇక్కడ ఆరోగ్య, అనా రోగ్యాలపై దృష్టి సారిస్తానన్నారు. ప్రతీ వైద్యుడూ ప్రాణదాతలని, షెల్టర్ అభాగ్యుల కోసం వచ్చి తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి వీరందరికీ అండగా నిలిచిన డాక్టర్ ఇంజరాపు మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలని శివతేజ పట్నాయక్ అన్నారు. ఆయన అరసవల్లిలో ప్రతీ గురువారం పిల్లల వైద్యనిపుణలతో వైద్యశిబిరం, శుక్రవారం గైనకాలజిస్ట్ సేవలను పేదల కొరకు వైద్యసేవలందిస్తున్నారని, నైట్ షెల్టర్ లో అత్యవసర పరిస్థితులలో వైద్య సేవలను, సమాయంతో సంబంధం లేకుండా అందిస్తుండటం మాకొక వరమని అక్కడ నివాసులన్నారన్నారు. ఈ వైద్యశిబిరంలో నైటెల్టర్ నిర్వాహకులు వైశ్యరాజు వెంకటలక్ష్మి, నిస్సహాయ కుటుంబీకులు పాల్గొన్నారు.



## బీసీ శాఖ మంత్రి కలిసిన మల్ల సురేంద్ర

**అనకాపల్లి జయ జయహే**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర విజయవాడ బీసీ కార్పొరేషన్ భవన్ లో కలుసుకుని ఆమెకు వినతిపత్రం ఇస్తూ అనకాపల్లి జిల్లాలో బిసి కార్పొరేషన్ అనకాపల్లి జిల్లా హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఇచ్చిన రిఫరెన్స్ లెటర్ మంత్రి సవితకు అందజేయడం జరిగింది సురేంద్ర మంత్రి సవితతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ లోన్స్ ఆదరణ పథకం త్వరగా అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరీ పిఏసిఎస్ చైర్మన్ కర్రి మహాలక్ష్మి నాయుడు డైరెక్టర్లు కాండ్రేగుల చిన్న ఎల్లపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరభేరికి పిలుపు

**అనకాపల్లి జయ జయహే**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాబోయే రోజుల్లో చేపట్టబోయే విస్తృత ప్రచార ఆందోళన కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను అనకాపల్లి సిపిఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ఈనెల ఆగస్టు ఆరో తేదీన అనకాపల్లి జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు ఈ బైక్ ర్యాలీతోపాటు ఆగస్టు 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని ప్రజాస్వామ్యవాదులు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

**అనకాపల్లి జయ జయహే**




జిల్లాలో రోడ్డు ప్రమాదల నియంత్రణకు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా చర్యలు చేపడుతుందని నేషనల్ హైవే 16 అనకాపల్లి జిల్లా పరిధిలో అడ్వాన్సుడు ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా నమోదైన వీడియోలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన లో అధికంగా ఉన్నట్లు గుర్తించబడిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కఠిన చర్యలు పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన హెల్మెట్ ను రైడర్ పిలియన్ రైడర్ ఇద్దరు ధరించాలని ట్రిపుల్ రైడింగ్ అది వేగం రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకర ఓవర్ టేకింగ్ వాహనం నడుపుచు మొబైల్ ఫోన్ వినియోగం మద్యం సేవించి వాహనం నడపడం వంటి వల్లంగనాలకు దూరంగా ఉండాలని సూచించారు ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించే వారిపై మోటార్ వాహనాలు చట్ట ప్రకారం ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు జిల్లాలోని జాతీయ రాష్ట్ర రహదారుల ప్రమాదాలకు గురైె ప్రాంతాలు గుర్తించడం విద్యాసంస్థలు మార్కెట్లో గ్రామాలు తదితర ప్రాంతాల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు తనిఖీలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పరవాడలోని ఫార్మజల్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత గా గుర్తించి సిఎస్ఆర్ నిధుల ద్వారా 8 బ్రీత్ అనలైజర్ లను అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు అందజేసింది ఈ బ్రీత్ అనలైజర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు మరింత విస్తృతంగా నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు

## గిరిజనుల కోసం మినీ రక్త దాన శిబిరం

**ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి పిలుపు**

**పాడేరు, ఆగస్టు 4, జయ జయహే**



అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన అనేక మంది ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల కోసం విశాఖలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చేరుతుంటారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి సమస్యలు, రక్తహీనత వంటి పరిస్థితుల్లో వెంటనే రక్తం అవసరమయ్యే సందర్భాలు తరచుగా ఎదు- రవుతున్నాయి. అలాంటి సమయంలో రోగుల కుటుంబ సభ్యులు రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో మినీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను కేజీహెచ్ బ్లడ్ బ్యాంకులో నిర్వహిస్తున్నట్లు ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడే అవకాశముందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే వారు లేదా మరిన్ని వివరాల కోసం 9182047494 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ హెచ్ జె ఫౌండేషన్ ఫౌండర్ హర్ష జనపరెడ్డి విజ్ఞప్తి చేశారు.



## సంచార జాతులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

**డిఆర్వోకు, ఎమ్మార్వో కు వినతి.. వీరన్న, చల్లా రామయ్య**

**బాపట్ల (జయ జయహే)**

బాపట్ల జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉన్న సంచార, అర్ధ సంచార వర్గాల ప్రజలకు ఎలాంటి ఆలస్యం లేకుండా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, చెరుకుపల్లి మండలం తాసిల్దార్ సురేష్ లను, ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ ఎంబీసీ మాజీ చైర్మన్, ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న, ఆ సంఘ ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య లు కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పెంద్ర వీరన్న, మాట్లాడుతూ... జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న సంచార జాతుల ప్రజలు కుల దృవీకరణ పత్రాలు ఇవ్వటం లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. తెలిపారు. సరైన కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉద్యోగ అవకాశాలు, అలాగే ఇతర ఫలాలు ఈ సమాజాలకు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అర్హులైన సంచార జాతుల కుటుంబాలందరికీ కుల ధ్రువీకరణ పత్రాలను సత్వరమే అందజేయాలని కోరారు. సంచార జాతుల సామాజిక, ఆర్థిక వికాసానికి ప్రభుత్వం మరియు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం చిన్న కత్తుల రాజేష్ ,పి గోపి, ఎ ప్రభు తేజ, తదితరులు పాల్గొన్నారు.



## దేశం తీర్థం పుచ్చుకున్న 100 మంది

**మాడుగుల ఆగస్టు 4 జయ జయహే**

మాడుగుల మండలం తాటిపర్తి పరిసర గ్రామాల చెందిన సుమారు వందమంది మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తారక రామ జలాశయం చైర్మన్ వెంకటరమణ ఆధ్వర్యంలో వారంతా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరగా వారందరినీ ఆహ్వానించి పార్టీ కండువాలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ మీ గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి రానున్న రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ సన్యాసిరావు, పి రమేష్, మాడుగుల పట్టణ పార్టీ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ, ఓంద్రు కృష్ణ, అద్దేపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.




## తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సులు

**మునగపాక ఆగస్టు 4 జయ జయహే**

మునగపాక, మండలంలోని టీ సిరసపల్లి తోటాడ గవర్నర్ల అనకాపల్లి గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల గురించి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అరుణ రామలక్ష్మి బిడ్డ పుట్టిన అరగంటలోపే బిడ్డకు ముదురుపాలు తప్పనిసరిగా తాగించాలని ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు శ్రేష్టమని వారు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని బాల్యంతులు మహిళలు అంగన్వాడి కార్యకర్తలు ఆశా సిబ్బంది హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు

For a pure tomorrow.. జయహో

# ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి... అభివృద్ధే కాదు..!

**- దాని మూల్యం భావితరాలు భారీగా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిక**

**- జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ**

**విశాఖపట్నం, ఆగష్టు 4, జయ జయహే :**




అభివృద్ధి పేరుతో ముసుగులేసి...వ్యవస్థలను నిర్వీర్యం చేసి... ప్రకృతిని నాశనం చేసే అభివృద్ధి... అభివృద్దే కాదని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఓ హొటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్యమే పర్యావరణ పరిరక్షణకు శరణ్యమన్నారు. 2013లో ఒడిశాలోని నియంగిరి కొండల్లో వేదాంత సంస్థ ప్రతిపాదించిన మైనింగ్‌కు వ్యతిరేకంగా అక్కడి ఆదివాసీలు సాగించిన పోరాటం, సాధించిన చారిత్రాత్మక విజయం నాలో పర్యావరణ స్పృహను మరింత బలపరిచిందని, ఆ స్ఫూర్తితోనే పర్యావరణ పరిరక్షణ కోసం నా ప్రజా జీవితాన్ని అంకితం చేశానని చెప్పారు. విశాఖలోని పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో ప్రతిపాదిత భారీ ప్రాజెక్టుల విషయంలో కూడా అన్ని చట్టబద్ధమైన అనుమతులు, పారదర్శకత, ప్రజా విశ్వాసం అత్యంత అవసరమని భావిస్తున్నానని తెలిపారు. ప్రజాస్వామ్యంలో అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సమాన ప్రాధాన్యలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక ప్రయోజన సంస్థలు, లేదా ఇతర పరిపాలనా విధానాల పేరుతో చట్టబద్ధమైన పర్యావరణ పరిశీలన, ప్రజా జవాబుదారీతనం బలహీనపడకూడదన్నది తన అభిప్రాయంగా చెప్పుకొచ్చారు. రాజ్యాంగం, పర్యావరణ చట్టాలు మరియు ప్రజా ప్రయోజనం ఎల్లప్పుడూ ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. అమరావతి రాజధాని ప్రాంత పర్యావరణ అంశాలపై, కాకినాడ మడ అడవుల పరిరక్షణపై, ఇతర పర్యావరణ అంశాలపై తాను చట్టబద్ధమైన వేదికలను ఆశ్రయించి పోరాటం చేసి న్యాయస్థానాల ద్వారా వచ్చిన పర్యావరణ పరిరక్షణ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కావడం కూడా అంతే ముఖ్యమని విశ్వసిస్తున్నానన్నారు. ప్రకృతిని నాశనం చేసి సాధించే అభివృద్ధి తాత్కాలికమైనదని, దాని మూల్యం భావితరాలు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. తాను పర్యావరణం కోసం, స్వచ్ఛమైన...నీరు...గాలి కోసం చివరి వరకు పోరాడుతూనే ఉంటానంటూనే ఈ పోరాటం ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగబద్ధమైన పర్యావరణ పరిరక్షణ కోసం. ప్రజలు కూడా పౌర పహారా ద్వారా ప్రకృతి సంపదలను కాపాడే బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. కంభాలకొండ అభయారణ్యం...ముడసర్లోవ జలాశయ పరిరక్షణకు సంబంధించిన రిట్ పిటీషన్ నెంబర్ 137/2026 విచారణను ముందుకు జరుపడానికి హైకోర్టు అంగీకరించడం ప్రజా ప్రయోజనానికి శుభపరిణామంగా చెప్పారు. విశాఖపట్నంలోని కంభాలకొండ వన్యప్రాణి అభయారణ్యం, ముడసర్లోవ తాగునీటి జలాశయం దాని పరిసర సహజ నీటి ప్రవాహాల పరిరక్షణకు సంబంధించి తాను దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు ప్రస్తావించబడిందని వివరించారు. ఈ పిటిషన్‌లో ప్రస్తావించిన సింహాచలం కొండవాలు ప్రాంతంలో భూమిని చదును చేయడం, వృక్షాల తొలగింపు, ఇతర నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, విచారణ ఆలస్యం వల్ల ప్రజల తాగునీటి వనరులకు, సహజ పర్యావరణ వ్యవస్థకు కోలుకోలేని నష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొంటూ దాఖలు చేసిన అడ్వాన్స్‌మెంట్ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి పరిశీలించి ఇతర ప్రతివాదులు తమ కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించి, ఈ మేరకు కేసు ముందుగా నిర్ణయించిన తేదీ కంటే ముందుగానే విచారణకు రానుందని చెప్పారు. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో ప్రధానంగా కంభాలకొండ వన్యప్రాణి అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో ప్రతిపాదిత భారీ డేటా సెంటర్ ప్రాజెక్టులకు అవసరమైన చట్టబద్ధమైన పర్యావరణ అనుమతులు, వన్యప్రాణి సంబంధిత అనుమతులు, సహజ నీటి ప్రవాహాల పరిరక్షణ, తాగునీటి వనరుల భద్రత, పర్యావరణ చట్టాల అమలు వంటి అంశాలను హైకోర్టు పరిశీలించాలని,

ప్రజల తరపున పిటిషనర్‌గా నా విజ్ఞప్తి ఏమిటంటే, సంబంధిత అధికారులు, ప్రాజెక్టు నిర్వాహకులు అవసరమైన అన్ని చట్టబద్ధమైన అనుమతులు పొందినట్లు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, అలాగే విచారణ పూర్తయ్యే వరకు పర్యావరణానికి నష్టం కలిగించే కార్యకలాపాలు చేపట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఏ వ్యక్తి లేదా సంస్థను వ్యతిరేకించడం కోసం కాదు. విశాఖపట్నం ప్రజల తాగునీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, కంభాలకొండ అభయారణ్యం రక్షణ మరియు చట్టబద్ధమైన పరిపాలనను నిర్ధారించాలనే ఉద్దేశంతో దాఖలు చేయబడింది. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా, ప్రజా ప్రయోజనం, భావితరాల సంక్షేమం కోణంలో చూడాలని ప్రతి పౌరునికి విజ్ఞప్తి చేస్తున్నానని వివరించారు.




## పొట్టి శ్రీ రాములు క్విజ్ పోటీ విజేతలకు పుస్తకాల పంపిణీ

**ఉక్కునగరం, ఆగష్టు 4, జయ జయహే :**

ఉక్కునగరం విశాఖ విమల విద్యాలయంలో పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ వారిచే 6 , 7 తరగతికి చెందినటువంటి విద్యార్థులకు అమరజీవి పొట్టి శ్రీరాములు గారిపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆ క్విజ్ పోటీలలో 18 మంది ప్రాథమిక విజేతలను గుర్తించి వారికి తిరిగి ఫైనల్స్ నిర్వహించి ఫైనల్స్ లో ఇద్దరు విద్యార్థులకు ఉత్తమ విద్యార్థుల బహుమతులు, అలాగే 32 మంది విద్యార్థులకు పొట్టి శ్రీరాములు అవగాహన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మానవహక్కుల సంఘం సెక్రెటరీ గుర్రం పద్మావతి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులలో పొట్టి శ్రీరాములు వంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి గురించి అవగాహన కల్పించి క్విజ్ పోటీలు నిర్వహించడం అనేది విశాఖ విమల విద్యాలయ సాంస్కృతిక వైభవానికి ప్రతీకని కొనియాడారు. ఏ డిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ విమల విద్యాలయం పునః ప్రారంభం అవడం స్థానిక ప్రజలందరినీ ఆనందోత్సాహాలతో ముంచిందని ఈ పాఠశాల రాష్ట్రస్థాయిలోనే ఒక ఉత్తమ మోడల్ స్కూల్ గా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఈ క్విజ్ పోటీల్లో పాల్గొన్నందుకు అభినందించారు. విశాఖ విమల విద్యాలయం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత అధ్యక్షత వహించన ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పిఎంల్ నరసింహమూర్తి, ఉక్కు డీజిఎం అగనంపూడి సిడబ్ల్యుసి అధ్యక్షులు యు ఉమామహేశ్వరరావు, స్టీల్ ప్లాంట్ మాజీ డీజీఎం తాటికొండ వెంకట కామేశ్వరరావు వితరణతో సుమారు 450 నోటు పుస్తకాలు ఆరు ఏడు తరగతుల విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రేయ ఫౌండేషన్ మేనేజర్ కే పి వి ప్రసాద్, ఉక్కు మాజీ ఏజీఎం గుర్రం సత్యనారాయణ, ట్రస్ట్ సభ్యులు పి నరసింహమూర్తి, పి సంతోషి , స్కూల్ స్టాఫ్ కార్యదర్శి బి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవిచంద్ర దేవదాసు నాగవల్లి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## బడికోసం పసి గొంతుల పోరాటం

**రెండో రోజుకూ కొనసాగిన ఆందోళన**

**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ ఆగస్టు 05,**

కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయతీ గింజర్తి గ్రామానికి చెందిన 3, 4, 5 తరగతుల విద్యార్థులను మోడల్ స్కూల్ కారణం చూపుతూ చింతలపూడి మోడల్ పాఠశాలకు తరలించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు రెండో రోజు సైతం ఆందోళన కొనసాగించారు. కొయ్యూరు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట చిన్నారులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. "పోరాడతాం... పోరాడతాం", "విద్యాశాఖ స్పందించాలి", "మా విద్య మా హక్కు", "మా బడి మాకు కావాలి" అంటూ చిన్నారులు చేసిన నినాదాలు అక్కడున్న వారిని కదిలించాయి. తమ గ్రామ పాఠశాలలోనే పిల్లలు చదువుకునేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి పిల్లలను తిరిగి గింజర్తి పాఠశాలలోనే చదివేలా ఉత్తర్వులు జారీ చేయాలని, లేకపోతే ఆగస్టు 5న వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించడంతో పాటు అనంతర రోజుల్లో మరింత వినూత్న రూపంలో ఆందోళనను ఉధృతం చేస్తామని తల్లిదండ్రులు, గ్రామస్తులు హెచ్చరించారు."మోడల్ స్కూల్ వద్దు... మా బడి మాకు ముద్దు. మా పిల్లలు మా గ్రామ పాఠశాలలోనే విద్యను కొనసాగించాలి" అంటూ గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మీసేవ జుర్రా పవన్ పిల్లలు చేపట్టిన శాంతియు నిరసన నిర్వహించిన అన్నిరోజులు మానవతా దృక్పథం తో పిల్లలకు, గ్రామస్తులకు పిల్లల తల్లిదండ్రులకు డ్రింకులు, మంచినీటి పేకట్లు పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు.

## "పెన్షన్ కోసం గిరిజన దివ్యాంగుల ఎదురుచూపులు!

**సుజాత సల్మాన్**

**అరకులోయ: ఆగస్టు 04, జయ జయహే.**




అరకు ఏజెన్సీలోని పాడేరు జిల్లా కేంద్రంతో పాటు మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న అనేక మంది దివ్యాంగులు నేటికీ ప్రభుత్వ దివ్యాంగుల పెన్షన్‌కు దూరంగా ఉండటం అత్యంత ఆందోళన కలిగించే విషయమని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు, సామాజిక కార్యకర్త సుజాత సల్మాన్ అన్నారు. గ్రామాల పర్యటనలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సందర్భంగా ప్రతి గ్రామంలోనూ దివ్యాంగులు తమ కష్టాలను, ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. అంగవైకల్యం కారణంగా ఉపాధి లేక, కనీస జీవనోపాధి కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, అర్హులైన అనేక మందికి ఇప్పటికీ పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో "వికలాంగులు" అనే పదానికి బదులుగా "దివ్యాంగులు" అనే గౌరవప్రదమైన పదాన్ని ఉపయోగించడం స్వాగతించదగ్గ విషయమే అయినప్పటికీ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని ఆమె పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్ పొందడంలో గిరిజన దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్‌లో తగిన స్లాట్లు అందుబాటులో లేకపోవడం, స్లాట్లు సుదూర ప్రాంతాల్లో కేటాయించడం వల్ల పేద గిరిజనులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్షలకు హాజరుకాలేకపోతున్నారని తెలిపారు. ప్రతి జిల్లా, ఏరియా ఆసుపత్రిలో క్రమం తప్పకుండా సదరం స్లాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా పరదేశమ్మ పండగ

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు**

**మునగపాక ఆగస్టు 4( జయ జయహే)**



మునగపాక మండలంలోని అరబుపాలెం గ్రామంలో మంగళవారం పరదేశమ్మ పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు గ్రామ పెద్దలు దొడ్డి బుజ్జి ఎల్లపు సంతోష్ బుడ్డోడు గంగాధర్ బొడ్డేడ అప్పలనాయుడు ఉయ్యాలా చైతన్య కోయిలాడు గంగాధర్ పారునాయుడు తదితరులు స్వాగతం పలికి ఎమ్మెల్యేని అభినందించి సన్మానించారు పండగ సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నేలవేశాలు నిర్వహించారు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు ఇటువంటి పండగలు వల్ల మరింత పెరుగుతాయని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అభిప్రాయపడ్డారు



## కేజీహెచ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా ప్రభాకర్‌కు పదోన్నతి

**ఘనంగా సన్మానించిన శ్రీరాంపురం వైద్య ఉద్యోగులు**

**పాయకరావుపేట, ఆగష్టు 4, జయ జయహే :**

ఆరోగ్య కేంద్రాల్లో ప్రభాకర్ సేవలు అమల్యమైనవని పాయకరావుపేట మండలం శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య అన్నారు. ఈ ఆస్పత్రి యడీసీ కాకాడ ప్రభాకర్ కుమార్ పదోన్నతిపై కేజీహెచ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా బదిలీ అయిన సందర్భంగా మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ప్రభాకర్ తీసుకునే శ్రద్ధ అమోఘమన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎన్‌జీవో జిల్లా సహాయ కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి బి.జె.వి.ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభాకర్ శ్రమించే వారన్నారు. నాతవరం, నర్సీపట్నం ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి ఆయన శక్తివంచన లేకుండా శ్రమించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవుల్లో చేరి ఆయా ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. నర్సీపట్నం డిప్యూటీ డీఎం అండ్ హెచఓ ఆఫీసర్ సీసీ జీవీ రమణ బాబు, వేములపూడి ఎంపీహెఈఓ నాగేశ్వరావు, గునుపూడి పీహెచ్‌సీ ఎంపీహెచఈఓ బాలాజీ, నాతవరం హెల్త్ అసిస్టెంట్ బైరాగీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీ నవీన, శ్రీరాంపురం ఎంపీహెచఈఓ రమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్టాఫ్ నర్సులు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొని ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు.




## భారత జాతీయ పతాకం తక్షణమే పునరుద్ధరించాలి

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి పట్టణానికి ముఖ్య మార్గ సూచికగా గత నాలుగు సంవత్సరాలు క్రితం అప్పటి జిల్లా కలెక్టర్ అప్పటి ప్రజా ప్రతినిధులు ఎన్నో ఆశలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా సుమారు 14 లక్షల రూపాయలతో ఒక ప్రైవేట్ కంపెనీ సంస్థల ఆర్థిక సహాయంతో అతిపెద్ద ఎత్తులో ఉండే జెండా పోల్ ప్రతిష్టించి భారత జాతీయ త్రివర్ణ పతాకం స్తంభం చుట్టూరా పచ్చని పర్యావరణంతో పువల మొక్కలు,రాత్రివేళ మెరిమెట్లు గులిపే లైటులతో మన జాతీయ పతాకం ఆకాశంలో ఆలరారుతూ ఉన్నట్లుగా ఉండేదని, అటువంటిది ఈనాడు జాతీయ పతాకం ఏమైందో తెలియదని అటువంటిది ఈనాడు అక్కడ మొండి స్తంభం మాత్రం మిగిలిందని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బల్ల నాగభూషణం ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే తక్షణం జాతీయ జెండా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ ప్రాంతం అంతా అశుభ్రత వాతావరణంతో ఉన్నదని వాటిని తొలగించి అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేస్తూ ప్లస్ కార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగిందని ఆయన ఎవరో స్పందించకపోవడంతో మంగళవారం ఆయన సంస్థ సభ్యులు నిరసనకు దిగినట్లుగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి విన్నకోట నీలేష్ గుప్తా సహాయ కార్యదర్శి ఆర్ మల్లేశ్వరరావు పొట్టి శ్రీరాములు సేవా సంస్థ చైర్మన్ పిరాట్ల నరసింహమూర్తి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బుగిడి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు



## బిడ్డకు పాలిస్తేనే తల్లికి క్యాన్సర్‌ల నుంచి రక్షణ

**ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షుడు డాక్టర్ మురళీ మోహన్**

**విశాఖపట్నం, ఆగష్టు 4, జయ జయహే :**

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ ఏపీ శాఖ ఆధ్వర్యంలో పెద జాలారిపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు పట్టడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది గర్భిణీలు, ప్రసవానంతర మహిళలు తమ పిల్లలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ ఇందిర మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యం కోసం కనీసం 6 నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాతే అనుబంధ ఆహారాన్ని ప్రారంభించవచ్చన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎం. వి. వి. మురళీ మోహన్ మాట్లాడుతూ, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల బిడ్డలో రోగనిరోధక శక్తి, పోషణ పెరుగుతాయన్నారు. ఇది తల్లిని రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ నుండి కూడా కాపాడుతుందని, ఇది తల్లి-బిడ్డల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని చెప్పారు. వాల్తేరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రీ దేవి మాట్లాడుతూ మహిళలు పోషకాహారం గురించి ఉన్న అపోహలన్నింటినీ వదిలిపెట్టి, పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పెద వాల్తేరు వైద్య అధికారి డా. వికాస్ రెడ్డి, హృదయపూర్ణ ధ్యానం నుండి పద్మలీల పాల్గొన్నారు. ఈ సమావేశంలో విజయ, లత, పార్వతి, విద్యాదేవి, చెల్లయమ్మ మరియు నాగలక్ష్మి అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్ నిర్లక్ష్య రిపేర్లు

**రూ. 15 వేలు పెనాల్టీ వేసిన జిల్లా వినియోగదారుల పరిష్కార కమిషన్ తీర్పు**

**భీమవరం, ఆగష్టు 4, జయ జయహే**



భీమవరంలోని రాయల్ ఎన్ ఫీల్డ్ ఆధీకృత డీలర్, సర్వీసింగ్ సెంటర్, వర్మ ఆటో మోటివ్స్ తన వెహికల్ నిర్లక్ష్యంగా మరమ్మత్తులు చేసిందని, అధిక ఛార్జీలు వసూలు చేసిందని, బిల్లింగ్ వ్యత్యాసాలు ఉన్నాయని, వర్మ ఆటోమెటివ్స్ సేవల్లో లోపం ఉన్నట్లుగా నిర్ధారిస్తూ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తన పిటిషన్‌పై తీర్పు నిచ్చిందని హైకోర్టు న్యాయవాది సి రవిసిద్ధార్ధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ 15 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. గత ఏడాది మే నెలలో రిపేరు సర్వీసింగ్ కు అప్పగించగా డబ్బులు చెల్లించినా సంతృప్తికరమైన సేవ లభించకపోవడంతో కోర్టును బాధితుడు ఆశ్రయించడం జరిగిందన్నారు. దీనిపై కోర్టు వినియోగదారుని ఆరోపణలను నిర్ధారిస్తూ తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. నష్టపరిహారంగా రూ 15 వేలు చెల్లించడం జరిగిందన్నారు.

# మార్కెట్ కమిటీలకు ప్రాధాన్యత కల్పించండి

**సిబ్బంది లేక నిలిచిపోతున్న కార్యకలాపాలు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలరాజు**

**మాడుగుల ఆగస్టు 4 జయ జయహే**




ప్రభుత్వం నియమించిన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తగు ప్రాధాన్యత కల్పించాలని మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయాల్లో తగినంత సిబ్బంది లేక కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ముఖ్యంగా చేయలేకపోతున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 35 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు ఒక్క మాడుగుల కార్యాలయంలోనే ఐదు పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు దీనివల్ల కార్యకలాపం నిర్వహించడం కష్టతరంగా ఉందన్నారు ఈ నేపథ్యంలో ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తగు ప్రాధాన్యత కల్పిస్తూ సిబ్బందిని నియమించాలని కోరారు. అలాగే మాడుగుల లో మార్కెట్ కమిటీ కార్యాలయం నిర్మాణానికి ఎకరా నాలుగు సెంట్లు భూమి గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం నిదుర మంజూరు చేస్తే భవన నిర్మాణం చేపడతామన్నారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే తగు కృషి చేయాలని కోరారు. మాడుగుల మార్కెట్ కమిటీ నాలుగు మండలాలు విస్తరించి ఉందని తగినంత ఆదాయ వనరులు ఉన్నప్పటికీ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సరస్సు వసూలు చేయలేకపోతున్నామని చెప్పారు. ప్రస్తుతం నాలుగు కోట్ల రూపాయలు మార్కెట్ కమిటీలు నిధులు ఉన్నాయన్నారు. కొత్త భాను నిర్మించాలంటే 50 లక్షల రూపాయల వరకు వ్యయమవుతాదని కాబట్టి ప్రభుత్వం తగు సహకార అందించాలని కోరారు. అలాగే గత ఏడాది వలె ఈ ఏడాది కూడా తమ పరిధిలో గల 4 మండలాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో సెస్సు కూడా ఆశించిన స్థాయిలో వసూలు అయిందని చెప్పారు. ఈ సమావేశంలో పెద్దేరు జలాశయ కమిటీ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, మాడుగుల పట్టణ టిడిపి అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ నూతన అధికారిని అభినందించిన యుటిఎఫ్ నాయకులు

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా జాయిన్ అయిన జి జి ఎస్ నాగేశ్వరరావు ని మంగళవారం యుటిఎఫ్ నాయకులు కలిసి అభినందించడం జరిగింది ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లాని అభివృద్ధి పథంలో నడపడానికి ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని అందరం కలిసి కట్టుగా పని చేద్దామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, జిల్లా కార్యదర్శి రామారావు, గుత్తుల సూర్య ప్రకాష్, సీనియర్ నాయకులు బండారు శంకర్, సలీం, తెరపల్లి తేజ వర్ధన్, చింతాడ వెంకటరమణ, యాదగిరి రాము తదితరులు పాల్గొన్నారు



## జోష్నాను సత్కరించిన ఎమ్మెల్యే

**మాడుగుల, ఆగస్టు 4 జయ జయహే**

చీడీకాడ మండలం, ఖండివరం గ్రామానికి చెందిన రెడ్డి జోష్నా ఇటీవల పారా ఇంటర్నేషనల్ ఉమెన్ క్రికెట్ టీం లో తన ప్రతిభ చాటి వుమెన్ అఫ్ ది మ్యాచ్ సీరీస్ దక్కించుకోవడం జరిగింది. దీంతో ఆమెను మంగళవారం ఖండివరం హైస్కూల్లో మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి శాలువ తో సత్కరించి అభినందించారు. పాఠశాలకు గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చావని కోనియాడారు. రానున్న రాబోయే రోజుల్లో మరింత ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. అలాగే హైస్కూల్లో ఉన్న మిగిలిన విద్యార్థులు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి పైకి ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాల నాయుడు, సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, ఎంఈఓ టు బి వి రమణ, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ మండల ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం చేయాలి

**ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు**

**డుంబ్రిగూడ: ఆగష్టు 04, జయ జయహే,**

డుంబ్రిగూడ మండల కేంద్రంలో, ఆదివాసీ గిరిజన సంఘం, వివిధ ప్రజాసంఘాల ఆద్వర్యంలోని భారీ నిరసన ర్యాలీ చేపట్టారు . ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ. గిరిజన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నిలబెట్టు కోవాలని, గిరిజనులకు గిరిజన ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగ చట్టం చేయాలనీ కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు న్నర సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మోసం చేస్తుందని చెప్పారు. జీఓనెంబర్ 3కు ప్రత్యమ్నాయ చట్టం తీసుకొని వస్తామని చెప్పిన హామీలు ఏమైందని ప్రశ్నించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు వెంటనే రద్దు చేయాలనీ, లేకపోతే భవిష్యత్తులో జరిగే ప్రజా ఆగ్రహనికి ప్రభుత్వం భాద్యత వహించాలని చెప్పారు. గిరిజన హక్కులు అమలు కోసం పోరాడుతున్న ఆదివాసీ సంఘాల నాయకులపై కూటమి ప్రభుత్వం, పోలీస్ అధికారులు నిర్బందం ఆపాలనీ డిమాండ్ చేశారు. కేసులు పెట్టి ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం మానుకోవాలనీ కోరారు. ఆగష్టు 8 తేదీ న జరిగే మన్యం బంద్ లో గిరిజన యువకులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, ప్రజాప్రతినిధులు అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు



## గ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**మాడుగుల ఆగస్టు 4 జయ జయహే**

మాడుగుల మండలం వీరనారాయణ గ్రామంలో మంగళవారం గ్రామదేవతలు ముత్యాలమ్మ పరదేశమ్మ అమ్మవార్ల జాతరలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి పసుపు కుంకుమల సమర్పించి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కూడా గ్రామదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, స్థానిక నాయకులు కొండ అప్పారావు, దాసరి అచ్యుతరావు, గ్రటెట్టి శివాజీ, పిల్ల సత్యనారాయణ ఆలయ కమిటీ ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

**చోడవరం ఆగస్టు 4 జయ జయ హే**



సార్ ... నా చేతిలో ఉన్నవి తీసుకోండి. నాకు డబ్బులు ఇవ్వండి... ఆ డబ్బులతో పుస్తకాలు కొనుక్కుని చదువుకుంటాను." అని చెప్పిన ఆ చిన్నారి మాటలు ఎమ్మెల్యే మనసును కదిలించాయి. మంగళవారం చోడవరం పట్టణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు దృష్టికి కుర్రోడు ఏదో అమ్ముతున్న సంఘటన గుర్తించారు. వెంటనే ఆ చిన్నారినీ విచారించిన ఎమ్మెల్యే చదువుకోవా అని ప్రశ్నించారు. అయితే తమ వద్ద డబ్బు లేదని చెప్పినప్పుడు చదువుపై ఉన్న తపనను చూసిన ఎమ్మెల్యే రాజు ఆప్యాయంగా పలకరించి, పుస్తకాలు కొనిఇచ్చి అభినందించి, ప్రోత్సహించారు. చిన్నారుల కలలకు అండగా నిలవడశీ, వారి భవిష్యత్తుకు వెలుగునివ్వడం మనందరి బాధ్యతగా ఆయన పేరుకున్నారు



## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ మెంబర్

**చోడవరం ఆగస్టు 4: జయ జయహే**

చోడవరం మండలంలో గల వెంకన్నపాలెం, గోవాడ, చోడవరం లలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఫుడ్ కమిషన్ మెంబర్ లక్ష్మీ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లో పిల్లల హాజరు పట్టికను తనిఖీ చేసి, పిల్లలకు అందుతున్న ఆహార పదార్థాల రుచిని స్వయంగా తిని రుచి చూసి అక్కడి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే చోడవరం మండలంలో వెంకన్నపాలెం, గోవాడ, చోడవరంలలో ఉన్న పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని స్వయంగా భుజించి రుచిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై, డీఎస్ఓ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## అంబుసారంగి వీధిలో దోమలపై యుద్ధం

**విశాఖపట్నం, ఆగష్టు 4, జయ జయహే :**

వన్ టౌన్ ఏరియా అంబుసారంగి వీధిలో 28 ఏళ్ల ఓ వ్యక్తికి డెంగీ సోకిన దృష్ట్యా జిల్లా మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి , సహాయ మలేరియా అధికారి బి.నాగభూషణరావు వారి సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో మంగళవారం దోమలపై యుద్ధం చేపట్టారు. ఆయా ప్రాంతంలో ఉన్న గృహాల్లోను బహిరంగ ప్రదేశాల్లో నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాల్లోనూ, ఓపెన్ డ్రైనేజీలలో యాంటీ లార్వా ఆపరేషన్స్ చేయించారు. ప్రతీ ఇంటిని తనిఖీ చేసి జ్వర పీడితులు కోసం సర్వే చేశారు. కొత్తగా ఎలాంటి ఫీవర్ కేసులు గుర్తిచలేదని సహాయ మలేరియా అధికారి బి.నాగభూషణరావు తెలిపారు. వ్యాధి నిరోధక , దోమల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది స్థానిక సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## కదలలేని స్థితిలో ఉండే మేము యాత్రలకు వెళ్తున్నాం

**పార్వతీపురం, ఆగష్టు 4, జయ జయహే**

ఇంట్లో కాలు కదపలేక నొప్పులతో ఇబ్బందులు పడే మేము ప్రస్తుతం కుటుంబంతో విహార యాత్రలు చేయగలుగుతున్నామంటే గోమాత ఆరోగ్య ఆశ్రమ సేవకులు చంద్రమౌళి సూచనలే కారణమంటూ రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి చందన కామేశ్వరావు పేర్కొన్నారు. గోమాత ఆరోగ్య ఆశ్రమంలో నిర్వహించిన ఆహారం ఆరోగ్యం కార్యక్రమంలో పాల్గొని తన అనుభవాలను తెలియజేశారు. ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలు తీసి కాలు కదపలేకపోయేవాడినని, మెట్లు ఎక్కాలంటే నరకంలా ఉండేదన్నారు. చాలా ఏళ్లుగా కిడ్నీ సమస్యతో బాదపడ్డానని, ఉద్యోగం చేసే కాలం నుండే కిడ్నీ సమస్య ఉందని తెలిపారు. క్రియాటిన్ 6.9 ఉండేదని ఏడాదిగా గోమాత ఆశ్రమం డైట్ ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం క్రియాటిన్ నార్మల్ స్థాయి 1 ఉందన్నారు. ఒకప్పుడు రోజూ నరకంలా ఉండేదని ప్రస్తుతం ఆకలి వేస్తుందని, నిద్ర బాగా పడుతుందన్నారు. వాకింగ్ కు వెళ్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో అనుపత్రులు తిరిగామని అయినా ఫలితం లేకపోయిందన్నారు. తమ బంధువులు చెప్పిన ప్రకారం గోమాత ఆశ్రమం వారిని ఆశ్రయించామన్నారు. గోమాత ఆశ్రమం తమ జీవితాల్లో అద్భుతం చేసిందన్నారు. 78 ఏళ్ల వయసులోనూ కిడ్నీ సమస్య నుండి బయటపడి ఆరోగ్యంగా తిరుగుతున్నామన్నారు. గోమాత సేవకులు చంద్రమౌళి చెప్పిన విధంగా జీవనశైలిలో మార్పులు చేసుకోవడం జరిగిందని ఫలితంగా ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఆశ్రమం వారు జీవన శై లిని మార్చుకుని ఏడాదిన్నరకు పైగా అవుతుందని, కుటుంబంతో విహారయాత్రలకు వెళ్తున్నాం, మా వసులు మేము స్వయంగా చేసుకుంటున్నామని తన అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమ బందువులు, వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఆరోగ్యాభిలాషకులు పాల్గొన్నారు.



## తారక రాముడికి జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే

**మాడుగుల ఆగస్టు 4 జయ జయ హే**

ప్రస్తుతం వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు సాగు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. నేపథ్యంలో మంగళవారం మాడుగుల మండలం తాటిపర్తి తారకరామా జలాశయం వద్ద జల హారతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని గంగాదేవికి జలహారతి అందజేశారు. జలాశయం పరిధిలో గల ఆయకట్టు రైతులందరూ తారకరామా జలం ద్వారా సాగునీరు పొంది వ్యవసాయ పనులు చేపట్టుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సమయంలో నీరు అందించాలని అయినా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, తారకరామా జలాశయ కమిటీ చైర్మన్ వెంకటరమణ, పెద్దేరు జలాశయ కమిటీ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సన్యాసిరావు, పి రమేష్, మాడుగుల పట్టణ పార్టీ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ కూటమి నాయకులు పాల్గొన్నారు.




## వరి నాట్లు ముందు సూచనలు పాటించండి

**మాడుగుల ఆగస్టు 4 జయ జయహే**

వరి నాట్లు వేసే ముందు రైతులు వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి అనసూయ తెలిపారు. పొలంపిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా మంగళవారం మాడుగుల మండలం జాలశీపల్లి, లోవపోన్నవోలు గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి నాట్లు వేయు సమయం ఆసన్నమైన నందున వరి నాట్లు వేయుటకు 5-7రోజుల ముందు నారుమడి లో 750 గ్రాముల యూరియా ను వేయడం వలన నారు వేర్లు తెగిపోకుండా సులభం గా వచ్చి నాటుటకు వీలుగా ఉంటుందన్నారు. అలాగే తొందరగా మొనతిర గడానికి అనువుగా ఉంటుందనీ,వారినాట్లు వేసేముందు ప్రధాన పొలంలో 50కేజీ ల డి ఏ పీ వేయడం వలన మొక్క వేర్ల వృద్ధి కి, దృడం గా పెరగడానికి సహాయపడితుందని వివరించారు.రైతులందరు పి ఎమ్ ఎఫ్ బి వై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# తీరప్రాంత రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించండి





**- తీరం వెంబడి తాటి, సరుగుడు వనాలు పెంచుదాం**

**- తీర ప్రాంతంలో తాటి పండ్లను నాటేందుకు తరలిరండి**

**- విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం - రవీంద్ర దామా**

**విశాఖపట్నం (జయ జయహే)**

తీరప్రాంత రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించండి అని విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర దామా పిలుపునిచ్చారు. మంగళవారం సాగర్ నగర్ తీరం లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తీసుకు వచ్చిన తాటి పళ్ళు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. తీరం వెంబడి తాటి, సరుగుడు వనాలు పెంచుదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీరప్రాంతంలో ఒక పెద్ద గ్రీన్ బేరియర్ గా రక్షణ వనాలు పెంచాలని నిర్ణయించారని పేర్కొన్నారు. అందులో భాగంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ, గాయిత్రి విద్యా పరిషత్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, రోటరీ కపుల్స్, గ్రీన్ క్లైమేట్ వాలంటీర్లు తో తాటి పళ్ళు నాటించడం జరిగింది అన్నారు. తమ సిబ్బంది ప్రణాళిక బద్ధంగా తాటి పళ్ళు నాటించడం జరిగింది అని వివరించారు. తీర ప్రాంతంలో తాటి పండ్లను నాటేందుకు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు తరలి రండి అని కోరారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ తీరప్రాంతంలో తుఫాన్ లు, ఉప్పెన లు, సునామీ లో నుండి రక్షణ కోసం షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్ చాలా అవసరం అని వివరించారు. అలాగే తాటి పళ్ళు అటవీ శాఖకు అందజేయాలని కోరారు. ఎక్కడ తాటి పళ్ళు ఉన్నా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ మొబైల్ నెంబర్ కు వాట్సాప్ మెసేజ్ 8333849955 చేయమని కోరారు. తీర ప్రాంతంలో నాటడానికి అధిక సంఖ్యలో తాటి పళ్ళు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఒ కదలి శ్రీవాణి, రోటరీ కపుల్స్ ప్రతినిధి సుధ, యాక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, గాయిత్రి విద్యా పరిషత్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు



# భాగ్యవతి సేవా సంఘం ఔదార్యం

**విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ**

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

గిరిజన ప్రాంతాల్లోని పేద విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగేందుకు భాగ్యవతి సేవా సంఘం మరొకసారి తన ఔదార్యాన్ని చాటుకుంది. మండల పరిధిలోని పెదగూడ పంచాయతీ సారధి, గలగండ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం బొరగం భాగ్యవతి సేవా సంఘం" ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు బి. పూర్ణారావు, కాంతరి మోహన్ లు మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఎంతటి కష్టమొచ్చినా విద్యార్థులు చదువును ఆపకూడదు" అని ఆకాంక్షించారు. సంఘం సొంత నిధుల నుంచి సుమారు 66 మంది విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు, పెన్నులు, పరీక్షలకు ఉపయోగపడే ముఖ్యమైన స్టడీ మెటీరియల్స్ మరియు ఇతర విద్యా సామాగ్రిని అందజేశారు.

**ఏడేళ్లుగా ఆరని సేవా జ్యోతి**

మాజీ సర్పంచ్ బొరగం భాగ్యవతి ఈ సంఘాన్ని ఏర్పాటు చేసి తమ సొంత నిధులు వెచ్చిస్తూ స్వచ్ఛందంగా అనేక సాంఘిక, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతినిధులు తెలిపారు. చదువుకోవాలనే బలమైన తపన, ఆకాంక్ష ఉండి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఏ పేద విద్యార్థి అయినా తమ సంఘాన్ని నేరుగా సంప్రదించవచ్చని, వారికి అన్ని విధాలా పూర్తి సహకారాన్ని అందిస్తామని భరోసానిచ్చారు.

భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాలు మెరుగుపడేలా మరిన్ని విస్తృత స్థాయి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సేవా సంఘం ప్రతినిధులు చూపుతున్న ఈ చొరవను, సామాజిక బాధ్యతను గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరీ, టి. గౌతమి, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల ఆటస్థలం ఆక్రమణ

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి మండలం మామిడి పాలెం గ్రామంలో ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఇటీవల ఎంపికైనది ఈ పాఠశాల ఆట స్థలం నిర్మాణం కోసం ప్రభుత్వం 2005లో సర్వేనెంబర్ 145 లో సుమారు 5 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించింది అయితే పాఠశాల ఆట స్థలం కోసం కేటాయించిన ఈ ప్రభుత్వ భూమి ప్రస్తుతం ఆక్రమణకు గురైందని పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ స్థానిక శాసనసభ్యులు కొనతాల రామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ఈ విషయంపై స్పందించిన ఆయన సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులతో మాట్లాడి ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిని తక్షణమే రికవరీ చేసి పాఠశాల అవసరాల కోసం భూమి పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు ఇవ్వడం జరిగింది . ఈ సమస్య గతంలో అనకాపల్లి ఆర్డీవో ఎంఆర్ఓ కి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు తగిన చర్యలు చేపట్టారని కమిటీ సభ్యులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాల ఆట స్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించి వెంటనే పరిరక్షణ చర్యలు చేపట్టాలని స్కూల్ కమిటీ ఎమ్మెల్యే రామకృష్ణ కోరడం జరిగింది





## జాయింట్ కలెక్టర్‌కు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, ఆగస్టు 04,జయ జయహే**

నియోజకవర్గ అభివృద్ధి, పరిపాలనా అవసరాల పరిష్కారానికి సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం జాయింట్ కలెక్టర్‌ను కలిసి పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు. పిచ్చాటూరు మండలం ఎస్ఎస్‌బీ పేటతో పాటు ఇతర గ్రామాల్లో నివసిస్తున్న సుమారు 400 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. పిచ్చాటూరు మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న పర్యాటక టవర్ పనులు అసంపూర్తిగా ఉన్నందున, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన టూడా నిధులను మంజూరు చేయాలని, అలాగే పిచ్చాటూరు మండలంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వరదయ్యపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలకు సహకరిస్తామని పేర్కొన్నారు.



## సబ్సిడీ బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**తొట్టంబేడు, ఆగస్టు 04,జయ జయహే**

మండల లోని'శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రైస్ మిల్' కేంద్రంలో సబ్సిడీ బియ్యంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ

బహిరంగ మార్కెట్‌లో రోజురోజుకూ పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు తక్షణ ఉపశమనం కల్పించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ధ్యేయం అన్నారు.కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా 20 ప్రత్యేక బియ్యం విక్రయకేంద్రాలనుఅందుబాటులోకితీసుకువచ్చామన్నారు.




## గంజాయి జోలికి పోవద్దు... ఖైదీలుగా మారవద్దు

**అరకు సీఐ ఏ.కోటేశ్వరరావు అవగాహన కార్యక్రమం**

**అరకులోయ: ఆగస్టు 04 జయ జయహే,**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకు వేలి మండలం పద్మాపురం గ్రామ పంచాయితీ లో అవగాహన కార్యక్రమం నిర్వహించిన అరకు సీఐ ఏ కోటేశ్వరరావు ,అరకు వేలి ఎస్సై టి మల్లేశ్వరరావు పద్మాపురం గ్రామంలో గంజాయి ,నాటు సారా రైస్ పుల్లింగ్ కాయిన్ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలు ఎవరు కూడా చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని గంజాయి పండించడం గాని రవాణా చేయడం గాని ,స్మగ్లర్లకు గంజాయి అమ్మిన వాళ్లకు ప్రోత్సహించిన అలాంటి వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు, రైస్ పుల్లింగ్ కాయిన్ కు ఎవరు మోసపోవద్దని అవగాహన కల్పిస్తూ నాటు సారా మీ గ్రామంలో అమ్మినట్లు తెలిస్తే వారి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## విజ్ఞాన గిరిపై ఏర్పాట్లు పరిశీలన

**శ్రీకాళహస్తి, ఆగస్టు 04,జయ జయహే.**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసిన శ్రీ కుమారస్వామి ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ట్రస్ట్ బోర్డు చైర్మన్,ఈవో, అధికారులు పరిశీలించారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ

**"కర్తవ్యమే దైవం -- నిజాయితీయే ఆభరణం"**

**విశాఖపట్నం జయ జయహే**

39 సంవత్సరాల పాటు ఎక్సైజ్ శాఖలో సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారి మహబూబ్ షరీఫ్ ను తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. సీతానగరం, పార్వతీపురం మన్యం జిల్లాసీతానగరం ప్రాంతానికి చెందిన ఎక్సైజ్ శాఖ అధికారి మహబూబ్ షరీఫ్ దీర్ఘకాల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సమర్థతకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. మహబూబ్ షరీఫ్ ఎక్సైజ్ శాఖలో అనేక సంవత్సరాల పాటు సేవలందిస్తూ శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. తన సేవా కాలంలో వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.అరాక్ బాట్లింగ్ యూనిట్‌లో తన సేవలను ప్రారంభించిన ఆయన, అనంతరం వివిధ ప్రాంతాల్లో



విధులు నిర్వహిస్తూ ఎస్.ఈ.బి., డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వంటి విభాగాల్లో కీలక పాత్ర పోషించారు. చట్ట అమలు, అక్రమ మద్యం నియంత్రణలో ఆయన చేసిన కృషి విశేషమైనది. అతని పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం డిప్యూటీ



కమిషనర్ డి. శ్రీరామ చంద్రమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సీపి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐ హెచ్ ఫరూకి,అధికారులు, సహచరులు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఆయన సేవలు అందించాలని అందరూ ఆకాంక్షించారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com